### ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించేందుకు

# సన్నద్ధం కావాలి

- త్వరలో జరుగనున్న స్థానిక సంస్థల ఎన్నికలు
- ఎన్నికల నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లు చేసుకోవాలి
- తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిషన్ కార్యదర్శి అశోక్ కుమార్



**వనపర్తి ఫిబ్రవరి 03 నవభూమి** :త్వరలో జరుగనున్న స్థానిక సంస్థల ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించేందుకు సన్నద్ధం కావాలని తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిషన్ కార్యదర్శి అశోక్ కుమార్ ఆదేశించారు.సోమవారం మధ్యాహ్నం అదనపు కలెక్టర్లు స్థానిక సంస్థలు, జడ్పి సిఈఒ లు, జిల్లా పంచాయతీ అధికారులతో వెబ్ కాన్ఫరెన్స్ ద్వారా ఎన్నికల సన్నద్ధత పై దిశా నిర్దేశం చేశారు. త్వరలో స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ జారీ కాబోతుందని, ఎన్నికల నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. స్పెషల్ సమ్మరి రివిజన్ తుది ఓటరు జాబితాను ఆధారంగా చేసుకొని ఎంపిటిసి, జడ్పీటీసీ, సర్పంచ్, గ్రామ వార్డు మెంబర్ వారీగా ఓటరు జాబితా మ్యాపింగ్ చేసుకోవాలని సూచించారు.అదేవిధంగా ప్రిసైడింగ్ అధికారులను నియమించుకోవాలని త్వరలోనే వారికి మాష్టర్ ట్రైనర్ల ద్వారా శిక్షణ కార్యక్రమం ఉంటుందన్నారు. పోలింగ్ సిబ్బందిని సైతం గుర్తించి సిబ్బంది జాబితా సిద్ధం చేసుకోవాలని అవసరమైతే అంగన్వాడీ టీచర్లను సైతం ఉపయోగించుకునే విధంగా ఉత్తర్వులు జారి చేయడం జరుగుతుందన్నారు. అన్ని జిల్లాల్లో అవసరమైన మేరకు బ్యాకెట్ బాక్సులు అందుబాటులో ఉన్నాయని, బ్యాలెట్ పేపర్లు, ఇతర ఎన్నికల సామాగ్రి సమకూర్చుకోవాలని సూచించారు. త్వరలో జిల్లా కలెక్టర్లు, ఎస్పీ లతో ఎన్నికల పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహిస్తామని చెప్పారు. ఈ వెబ్ కాన్ఫరెన్స్ లో పాల్గొన్న అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్ మాట్లాడుతూ జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఇప్పటికే బ్యాలెట్ పేపర్ల ముద్రణ, పోలింగ్ సిబ్బందిని గుర్తించి టి పోల్ లో నమోదు చేయడం జరిగిందన్నారు. త్వరలోనే ప్రిసైడింగ్ అధికారుల నియామకం పూర్తి చేస్తామని తెలియజేశారు. ఓటరు జాబితాను జడ్పీటీసీ, ఎంపిటిసి, గ్రామ వార్డుల వారీగా మ్యాపింగ్ ప్రక్రియ పూర్తి చేస్తామని తెలియజేశారు.ఎన్నికలకు ఆర్వోలు, ఏఆర్వోలను గుర్తించాలి:ఎన్నికల కమిషన్ కార్యదర్శి అశోక్ కుమార్ తో విసి అనంతరం, ఎంపీడీవోలు ఎమ్మార్వోలతో వెబ్ ఎక్స్ ద్వారా అదనపు కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ గ్రామపంచాయతీ సర్పంచ్, ఎంపిటిసి జడ్పిటిసి ఎన్నికలకు ఎన్నికలకు ఆర్వోలు, ఏఆర్వోలను గుర్తించాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. ఎన్నికలకు పోలింగ్ కేంద్రాల వెరిఫికేషన్ పూర్తి చేయాలన్నారు. పోలింగ్ సిబ్బందిని గుర్తించి జాబితా సిద్ధం చేయాలని తహసిల్దార్లకు, ఎంపీడీవోలకు సూచించారు. స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ఫామ్ 6, 7, 8 అప్లికేషన్స్ క్లియర్ చేయాలని తహసిల్దార్లకు సూచించారు. స్టేషనరీ సామాగ్రిని ఎంపీడీవోలు వెరిఫై చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జడ్పి సీఈఓ యాదయ్య, సహాయ జడ్పి సీఈఓ రామ మహేశ్వర్ రెడ్డి, డిపిఒ సురేష్, డిఎల్పిఓ రఘునాథ్ తదితరులు పాల్గొన్నారు.








# నవభూమి

## పాలమూరు

అనుబంధం

04 ఫిబ్రవరి,2025 మంగళవారం పేజీలు:3
www.epaper.navabhoomi.in

### బిజెపి జిల్లా అధ్యక్షులుగా డి.నారాయణ

# రెండోసారి ఎంపిక



**వనపర్తి ఫిబ్రవరి 03 నవభూమి** :బిజెపి వనపర్తి జిల్లా పార్టీ అధ్యక్షునిగా 2024 జనవరిలో పదవి బాధ్యతలు స్వీకరించి రాష్ట్ర పార్టీ నిర్దేశించిన లక్ష్యం మేరకు రాష్ట్రంలోని 10 నియోజకవర్గాలలో వనపర్తి అసెంబ్లీని ఒకటిగా నిలిపి బూత్ కమిటీ మండల జిల్లా కౌన్సిల్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులను బూత్ స్థాయి నుంచి రాష్ట్రస్థాయి నాయకుల సమన్వయంతో ఏకాభిప్రాయంతో ఎంపిక చేసి చేసిన సందర్భంగా రాష్ట్ర పార్టీ డి.నారాయణ పార్టీ పట్ల నిబద్ధతను గుర్తించి రెండవ పర్యాయం జిల్లా అధ్యక్షునిగా కొనసాగించడానికి అవకాశం కల్పించింది. జిల్లా అధ్యక్షుడిగా రెండవ పర్యాయం అవకాశం కల్పించిన డి.నారాయణ భారతీయ జనతా పట్టణ కార్యదర్శి పట్టణ ఉపాధ్యక్షులు ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా స్లమ్ కన్వీనర్ వనపర్తి పట్టణ అధ్యక్షులు, జిల్లాల పున్నవిభజన అనంతరం వనపర్తి జిల్లాకు రెండుసార్లు జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఒక సంవత్సరం జిల్లా అధ్యక్షుడిగా పని చేయడం జరిగింది. భారతీయ జనతా పార్టీలో పార్టీ ఇచ్చిన బాధ్యతలకు నిరంతరం శ్రమిస్తూ వనపర్తి జిల్లా కేంద్రంలో వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్ రెడ్డి కి వ్యతిరేకంగా వాల్మీకి ఉద్యమానికి నాయకత్వం వహించడం జరిగింది. అదేవిధంగా వసంత రేఖ అనే పుస్తకంతో కమ్యూనిస్టు సంఘాలు శ్రీరాముని అవమానించే విధంగా చేసిన ప్రయత్నానికి ఎదురొడ్డి జైలు శిక్ష అనుభవించడం జరిగింది. 2021 సమయంలో జాతీయ రాష్ట్ర పార్టీ సూచన మేరకు అనేక సేవా కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా రెండవ పర్యాయం జిల్లా అధ్యక్షులు ఎన్నికైన డి. నారాయణ మాట్లాడుతూ రాష్ట్ర పార్టీ నాపై నమ్మకం ఉంచిన గురుతర బాధ్యతకు న్యాయం చేస్తానని వనపర్తి జిల్లాలో కాంగ్రెస్ టీఆర్ఎస్ పార్టీలకు ప్రత్యామ్నాయంగా భారతీయ జనతా పార్టీని నిలుపుతానని ధీమా వ్యక్తం చేశారు.





## పాత బస్టాండ్ రీ ఓపెన్ త్వరగా చేయాలి

**మా పోరాట ఫలితంగా వచ్చిన నిధులను ఉపయోగించి ప్రజలకు అందుబాటులోకి తేవాలి**

**అఖిలపక్ష ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు సతీష్ యాదవ్**



**వనపర్తి ఫిబ్రవరి 03 నవభూమి :** వనపర్తి డిపో మేనేజర్ వేణుగోపాల్ ను సోమవారం అఖిలపక్ష ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు సతీష్ యాదవ్ కలవడం జరిగింది. పాత బస్టాండు రీఓపెన్ చేయడానికి తొమ్మిది లక్షల 60 వేల రూపాయలు వచ్చి చాలా కాలం అవుతుందని కోరారు. కానీ పనులు ముందుకు సాగడం లేదని, మీరు స్వయంగా విలేకరులకు ప్రెస్ మీట్ పెట్టి త్వరగా చేస్తానని చెప్పారు. మరి ఎందుకు ఆలస్యం అవుతుందని ఐక్యవేదిక నాయకులు ప్రశ్నించారు. ఈ సందర్భంగా సతీష్ యాదవ్ మాట్లాడుతూ అంగట్లో అన్నీ ఉన్న అల్లుని నోట్లో శని ఉన్నట్లు మూడు సంవత్సరాలుగా పోరాడి సాధించిన పాత బస్టాండు రీ ఓపెన్ కొత్తగా వచ్చిన అధికారులకు అర్థం కాక కొందరి ఒత్తిడితో వేరే వేరే ప్లాన్లు వేస్తున్నారని, కానీ రాజా రామేశ్వరావు అది పాత బస్టాండ్ కొరకే లీజుకి ఇచ్చారని దాన్ని మార్చడానికి వీలు లేదని డిఎం కి, ఆర్ ఎం కి తెలియజేశారు. ప్రజలు ఇబ్బంది పడుతున్నందున తొందరగా పనులు పూర్తి చేయాలని, ప్రజలకు అందుబాటులోకి తేవాలని డిఎం ద్వారా ఆర్ ఎం ని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు సతీష్ యాదవ్ తో పాటు టిడిపి రాష్ట్ర నాయకులు కొత్తగొల్ల శంకర్, గిరిజన విద్యార్థి రాష్ట్ర నాయకులు శివ నాయక్, కాంగ్రెస్ నాయకులు వెంకటేష్, బీసీ సంఘం నాయకులు యాదయ్య, నాయకులు బొడ్డుపల్లి సతీష్, గోవిందు, యాదగిరి, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## రెవెన్యూ మేళా ద్వారా ప్రజలకు అనేక రకాల సేవలు అందుబాటులో ఉంటాయి

**సోమ గురువారాల్లో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు మున్సిపాలిటీ కార్యాలయాల్లో ఈ సేవలు అందుబాటులో**

**ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి**



**వనపర్తి ఫిబ్రవరి 03(నవభూమి ప్రతినిధి):** జిల్లాలోని అన్ని మున్సిపాలిటీల పరిధిలో ఆస్తి పన్ను, నీటి పన్ను చెల్లింపులు,ఇతర సమస్యల పరిష్కారానికి సోమ,గురువారాల్లో రెవెన్యూ మేళా నిర్వహించనున్నట్లు అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంచిత్ గంగ్వార్ నేడు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ రెవెన్యూ మేళా ద్వారా ప్రజలకు అనేక రకాల సేవలు అందుబాటులో ఉంటాయని చెప్పారు. మున్సిపాలిటీల పరిధిలో ఆస్తి పన్ను, నీటి పన్ను చెల్లింపులు, ఇతర సమస్యలకు పరిష్కారం పొందవచ్చని చెప్పారు. ఈ మేళా ద్వారా ప్రజలు ఎవరైనా రివిజన్ పిటిషన్స్ ఉంటే కూడా పరిష్కరించుకోవచ్చని చెప్పారు. సోమ గురువారాల్లో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు మున్సిపాలిటీ కార్యాలయాల్లో ఈ సేవలు అందుబాటులో ఉంటాయని చెప్పారు. ఇందుకోసం మున్సిపల్ కమిషనర్లు సిబ్బంది అందుబాటులో ఉంటారని చెప్పారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రాపర్టీ పేరు మార్పు గాని, మ్యూటేషన్ సేవలు గాని, ఇంటి నంబర్ కేటాయింపు లేదా మార్పు వంటి మొదలైన సేవలు పొందవచ్చని విజ్ఞప్తి చేశారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు.

### జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని నిర్వహించేందుకు

# ప్రణాళికలు సిద్ధం చేయాలి

- 1 -19 సంవత్సరాల వయస్సుగల ప్రతిఒక్కరికీ ఆల్బెండజోల్ మాత్రలు తినిపించే విధంగా చర్యలుతీసుకోవాలి
- జాతీయ నులిపురుగుల నివారణపై ప్రజలకు అవగాహన కల్పించాలి
- జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేయాలి
- వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి







**వనపర్తి ఫిబ్రవరి 03 నవభూమి:** ఫిబ్రవరి 10న జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవ కార్యక్రమాన్ని పురస్కరించుకొని సోమవారం కలెక్టరేట్ లోని ప్రజావాణి హాల్లో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో జిల్లా అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జాతీయ నులిపురుగుల నివారణ పై ప్రజలకు అవగాహన కల్పించాలని, 1 నుంచి 19 సంవత్సరాల వయస్సు గల ప్రతి ఒక్కరికీ ఆల్బెండజోల్ మాత్రలు తినిపించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేయాలని, ఫిబ్రవరి 10న అటెండెన్స్ సమయంలోనే విద్యార్థులకు ఈ మాత్రలు తినిపించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారులకు సూచించారు. అవసరమైన మాత్రలు అన్ని పాఠశాలలు, అంగన్వాడి కేంద్రాలకు అందించే విధంగా పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఫిబ్రవరి 10న ఏదైనా కారణం చేత మాత్రలు వేసుకోకుండా మిగిలిపోతే అలాంటి వారిని ఫిబ్రవరి 11 నుంచి 17 వరకు గుర్తించి మాత్రలు తినిపించాల్సి ఉంటుందన్నారు. ఈ టాబ్లెట్ వేసుకోవడంలో ఏ ఒక్క విద్యార్థి దూరం కాకూడదని చెప్పారు. ఇంటర్మీడియట్ విద్యార్థులకు సైతం టాబ్లెట్లు అందించాలన్నారు. 1 నుంచి 2 ఏళ్ల వయస్సు లోపు చిన్నారులకు ఆల్బెండజోల్ సగం మాత్ర, 2 నుంచి 3 సంవత్సరాల పిల్లలకు 400 మిల్లి గ్రాముల ఒక మాత్ర చూర్ణం చేసి అంగన్వాడీ కేంద్రాల్లో తినిపించాలన్నారు. 4 నుండి 19 ఏళ్ల వయస్సు గల వారికి పాఠశాలలు, కళాశాలలో, హాస్టల్, గురుకుల, కే.జి.బి.వి ల్లో ఒక మాత్ర 400 మిల్లి గ్రాముల మందును దగ్గరుండి తినిపించాల్సి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమాన్ని గ్రామస్థాయిలో అంగన్వాడీ టీచర్లు, పాఠశాల, కళాశాల స్థాయిలో సంబంధిత ఉపాధ్యాయులు, విద్యార్థులందరికీ మాత్రలు తినిపించే విధంగా బాధ్యతలు తీసుకొని కార్యక్రమం విజయవంతం చేయాలని కలెక్టర్ సూచించారు. చిన్న పిల్లలు మట్టిలో ఆడడం, ఆ తర్వాత నేరుగా తినడం వల్ల శరీరంలో నులిపురుగులు తయారవుతాయని వివరించారు. ఈ పురుగులు పేగుల్లో ఉండి రక్తాన్ని పీల్చుకుంటాయని తద్వారా పిల్లల్లో రక్తహీనత, అనిమియా ఏర్పడుతుందని తెలిపారు. దీనివల్ల పిల్లలు భుజించిన ఆహారం ఒంటికి పట్టకపోవడం, సరైన ఎదుగుదల ఉండకపోవడం, తరచూ అనారోగ్య సమస్యలు వస్తాయన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంచిత్ గంగ్వార్, అదనపు కలెక్టర్ రెవెన్యూ జి.వెంకటేశ్వర్లు, ఆర్డీవో సుబ్రహ్మణ్యం, జడ్పీ సీఈఓ యాదయ్య, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు సాయినాథ్ రెడ్డి, పరిమళ, ఇతర శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బాధితుల సమస్యల పట్ల విచారణ చేపట్టి త్వరితగతిన పరిష్కరించాలి

- ప్రజావాణిలో జిల్లా ఎస్పీకి తమ సమస్యలను తెలుపుకున్న 11 మంది భాదితులు
- వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్

**వనపర్తి పిబ్రవరి 03 నవభూమి :**ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఎస్పీ కార్యాలయానికి 01,భూ ఫిర్యాదులు,09, పరస్పర గొడవలు, 01, భార్యాభర్తలకు సంబంధించిన ఫిర్యాదులు. వివిధ రకాల సమస్యలతో ప్రజావాణికి వచ్చిన 11 మంది భాదితుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. భాధితుల సమస్యల సత్వర పరిష్కారానికి సంబంధిత అధికారులు తక్షణమే విచారణ చేపట్టి బాధితులకు న్యాయం చేకూర్చాలని ఆదేశించారు. జిల్లాలోని పలు పోలీస్ స్టేషన్లలో నమోదైన కేసుల విచారణలో జాప్యం జరగకుండా వీలైనంత త్వరగా పరిష్కరించి బాధితులకు న్యాయం చేకూర్చాలని అధికారులకు ఎస్పీ ఆదేశించారు.



# ప్రజావాణి ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలి

## ప్రజావాణికి మొత్తం 32 ఫిర్యాదులు

## వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి





**వనపర్తి ఫిబ్రవరి 03 నవభూమి :**ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులను నిర్లక్ష్యం చేయకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంచిత్ గంగ్వార్, అదనపు కలెక్టర్ రెవెన్యూ జి. వెంకటేశ్వర్లు, ఆర్డీవో సుబ్రహ్మణ్యంతో కలిసి ప్రజల నుంచి కలెక్టర్ అర్జీలు స్వీకరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి ప్రజావాణి ద్వారా ఈ జిల్లాకు సంబంధించిన ప్రజావాణి ఫిర్యాదులు, జిల్లా ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులను ఎప్పటికప్పుడు సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజావాణి సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ, ఫిర్యాదుదారులకు తగిన సమాచారం అందించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. సోమవారం ప్రజావాణికి మొత్తం 32 ఫిర్యాదులు వచ్చినట్లు ?కలెక్టర్ ?తెలిపారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆపిల్ ఫార్మసీ'ని ప్రారంభించిన డా.జిల్లెల చిన్నారెడ్డ

**పెబ్బేరు ఫిబ్రవరి 3 నవభూమి:** పెబ్బేరు పట్టణ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బొట్టు శ్రీను కుమారులు నూతనంగా ఆపోలో ఫార్మసి మెడికల్ షాప్'ను డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి చేతులమీదుగా ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమానికి డాక్టర్ జిల్లెల ఆదిత్య పాల్గొని వారికి హర్థిక శు భాకాంక్షలు తెలియజేయడం జరిగింది. పెబ్బేరు టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కారుపాకుల వెంకట్ రాములు యాదవ్, మాజీ మార్కెట్ చైర్మన్ గౌని బుచ్చారెడ్డి, యుత్ కాంగ్రెస్ అసెంబ్లీ ప్రదాన కార్యదర్శి రణదీర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తోమలపల్లి కృపాకర్ రెడ్డి, ఎం.డి ముస్తాక్, మహేశ్వర్ రెడ్డి, టీచర్ జి.నరసింహ్మా గౌడ్, సంపత్ ఎల్లయ్య, పాతపల్లి చంద్రశేఖర్, పి.అనిల్, నరేష్, బాను తదితరులు పాల్గొన్నారు.





# పెబ్బేర్ మోడల్ స్కూల్ విద్యార్థులకు గోల్డ్ మెడల్స్



**పెబ్బేరు ఫిబ్రవరి 3 నవభూమి:** వనపర్తి లో జరిగిన కరాటే టోర్నమెంట్ పెబ్బేరు,తెలంగాణ మోడల్ పాఠశాలకు చెందిన హర్షవర్థిని, గీత శ్రీ, గాయిత్రి, జాన్నవి, తేజశ్రీ,కరాటేలో గోల్డ్ మెడల్, సిల్వర్ మెడల్ సాధించారని సోమవారం విజేత బుడోకాన్ కరాటే సీనియర్ మాస్టర్ జి. కుమారస్వామి నాయుడు తెలిపారు. వనపర్తి జిల్లా కేంద్రంలోని దాచ లక్ష్మయ్య ఫంక్షన్ హాల్ లో జరిగిన చంద్రశేఖర్ మెమోరియల్ తెలంగాణ 4వ ఇంటర్ స్టేట్ కరాటే కుంఫు ఛాంపియన్ షిప్'లో ముఖ్య అతిథిగా పాల్గొన్న రాజవర్ధన్ రెడ్డి, కవి గాయకుడు నారాయణ మెడల్ అందజేశారన్నారు. ఈ కార్యక్రమంలో కరాటే మాస్టర్స్ నాభి, పరమేష్, రాము, బాబు, అంజి, స్కూల్స్ టీచర్స్, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# ఉర్దూ మీడియం పెబ్బేరు విద్యార్థులకు గోల్డ్ మెడల్

**పెబ్బేరు ఫిబ్రవరి 3 నవభూమి:** పెబ్బేరు ఉర్దూ మీడియం పాఠశాలకు చెందిన ఇఖ్రాభాను, ఇశ్రాత్ ఫాతిమా, సాదియ భాను, ఛోటి సాదియ కరాటేలో గోల్డ్ మెడల్ ఈష్ఠి రాణి సిల్వర్ మెడల్ సాధించారని సోమవారం నిహాన్ షోతోకన్ స్పోర్ట్స్ కరాటే మాస్టర్ ఆఫన్ తెలిపారు. వనపర్తి జిల్లా కేంద్రంలోని దాచ లక్ష్మయ్య ఫంక్షన్ హాల్ లో జరిగిన చంద్రశేఖర్ మెమోరియల్ తెలంగాణ 4వ ఇంటర్ స్టేట్ కరాటే కుంఫు ఛాంపియన్ షిప్' లో ముఖ్య అతిథిగా పాల్గొన్న మాస్టర్ విజయ్ కుమార్ మెడల్ అందజేశారన్నారు. ఈ కార్యక్రమంలో గౌని రాజవర్ధన్ రెడ్డి, పగిడాల శ్రీనివాస్, నారాయణ, ఊదరి సుమిత్ర యాదగిరి, ఎండి, ముబిన్, సాయిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన రాష్ట్ర మెడికల్ కో-ఆర్డినేటర్ జిల్లెల్ల ఆదిత్య రెడ్డి

**శ్రీరంగాపూర్– నవభూమి** శ్రీ రంగనాయక స్వామి గుడిలో మండల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు గంగాధర్ వివాహం ఆదివారం జరిగింది. విషయం తెలుసుకున్న రాష్ట్ర మెడికల్ కోఆర్డినేటర్ జిల్లెల్ల ఆదిత్య రెడ్డి సోమవారం వారి ఇంటికి వచ్చి నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది . ఇట్టి కార్యక్రమంలో మండల టీపీసీసీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ సోప్పరి రమేష్ వంశీ,తదితరులు పాల్గొన్నారు.



# మృతుడి కుటుంబానికి మేఘన్న ఆర్థిక సహాయం





**శ్రీరంగాపూర్– నవభూమి** మండల కేంద్రంలోని అంబేద్కర్ కాలనీకి చెందిన బీసమ్మ గారి శాంతయ్య మరణించడం జరిగింది.ఇట్టి విషయం తెలుసుకున్న శ్రీరంగాపూర్ మండల మేఘారెడ్డి యువసేన సభ్యులు శ్రీ హరి రాజు, ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి దృష్టికి తీసుకురాగా మేఘా రెడ్డి తక్షణమే స్పందించి మేఘారెడ్డి యువసేన సభ్యులను ఆదేశించగా మృతుడి కుటుంబ సభ్యులకు మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీహరి రాజు మరియు సయ్యద్ వాయిద్దీన్ ఆధ్వర్యంలో శ్రీహరి రాజు మరియు కాంగ్రెస్ నాయకులు బి కురుమయ్య చేతుల మీదుగా 5000/- రూపాయలు ఆర్థిక సహాయం ఇవ్వడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో శ్రీరంగాపూర్ మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ హరి రాజు, మండల కాంగ్రెస్ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి ఆశన్న , మరియు కాంగ్రెస్ మండల నాయకులు సయ్యద్ వాయిద్దీన్, మరియు కాంగ్రెస్ నాయకులు బి కురుమయ్య, ఆంజనేయులు, రమేష్, రాజేందర్ ప్రసాద్, వెంకటేష్, బోయ రాఘవేంద్ర, రవి, జల్లాపురం కృష్ణయ్య, పుల్లయ్య, రాములు, జల్లాపురం రంగయ్య పాల్గొన్నారు.

# కల్వరాల గ్రామంలో నూతనంగా సుదీక్ష ప్రైవేటు క్లినిక్ సెంటర్‌ను,,,

## ప్రారంభించిన నాగర్ కర్నూలు జిల్లా పర్యాటక శాఖ అధికారి కల్వరాల నరసింహ

**వీపనగండ్ల ఫిబ్రవరి 4 నవభూమి** వీపనగండ్ల మండల కల్వరాల గ్రామంలో నూతనంగా సుదీక్ష ప్రైవేటు క్లినిక్ సెంటర్ ను ఏర్పాటుకు కేతపల్లి గ్రామానికి చెందిన నరసింహ ఆహ్వానం మేరకు నాగర్ కర్నూల్ జిల్లా పర్యాటక శాఖ అధికారి కల్వరాల నరసింహ ముఖ్య అతిథిగా హాజరై సుదీక్ష క్లినిక్ సెంటర్ ను ప్రారంభించారు.అనంతరం వారి కుటుంబ సభ్యులకు శు భాకాంక్షలు తెలియజేసి ఎల్లవేళలా గ్రామ ప్రజలకు క్లినిక్ సెంటర్ అందుబాటులో ఉండాలని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ యువకులు దయాకర్, మండ్ల రాముడు,తంగేడి మల్లేష్, దండుగల సుధాకర్,శ్రీకాంత్ నాయుడు, బుసనమోని మహేష్, దేరంగుల ఆంజనేయులు,అక్కల రాజేష్ గౌడ్,ఉదయ చంద్ర,జలకం నితీష్ తదితరులు పాల్గొన్నారు.



